కేసీఆర్‌తోనే ముదిరాజ్‌లకు సముచిత స్థానం



ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మే 18: తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలోనే ముదిరాజ్ కులస్తులకు సముచిత స్థానం లభించిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులో పునరు ద్ధరణ పనులు చేపట్టి ఉచితంగా చేప పిల్లలను వేసి ముదిరాజ్‌లకు సర్వహక్కులు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి,ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో శ్రీపెద్ద మ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో కలిసి వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, కేసీ ఆర్ తీసుకున్న నిర్ణయాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందన్నారు. వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చా యన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవ సాయం రంగం మరింత బలోపేతమైంద న్నారు. ఆలయ నిర్వాహకులు అతిథులకు శాలువాలతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వార్షికోత్సవం సంద ర్భంగా అక్కడికి వచ్చిన భక్తులకు ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లేశం, ఎంపీటీసీ ఆనందం, నాయకులు కొట్టాల యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, అహ్మద్, ఆగయ్య, ముత్యంగౌడ్, సత్యగౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు ఎల్లయ్య, రాజు, రమేశ్, నరేశ్, కనకయ్య, సింహం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంపు

విద్యుత్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న యశోద దవాఖాన సిబ్బంది

సిద్దిపేట కమాన్, మే 18 : నిత్యం పని ఒత్తిడికి గురయ్యే విద్యుత్ ఉద్యోగుల కోసం హైదరాబాద్ యశోద దవాఖాన వారు ఉచి తంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం సిద్దిపేటలో ఎస్ఈ కార్యాల యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సుమారు 200 మందికి పైగా శిబి రంలో పాల్గొన్నారన్నారు. డాక్టర్లు సత్య సుధీశ్, సోమేశ్ మంజునాథ్, అమర్, వినయ్ కుమార్, ప్రశాంత్, రాధిక వైద్య పరీ క్షలు చేసినట్లు తెలిపారు. డీఈలు శ్రీనాథ్, మహేశ్, ఏడీఈలు గంగాధర్, సంతోష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల విద్యాభివృద్ధికి 'కస్తూర్బా'దోహదం

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి

కస్తూర్బా పాఠశాల భవనంలో వసతులను పరిశీలిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే 18: బాలికల విద్యాభివృద్ధికి కస్తూర్బాపాఠశాలలు దోహద పడుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ధూళిమిట్ట మండల కేంద్రంలో ఈ ఏడాది నూతనంగా ప్రారంభించనున్న కస్తూర్బా పాఠశాలలో ఉన్న వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్ప డిన ధూళిమిట్ట మండల కేంద్రానికి ప్రభుత్వం గతేడాది కస్తూర్బా పాఠశాలను మంజూరు చేసిందన్నారు. ఈ ఏడాది నుంచి పాఠశాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కస్తూర్బా పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ కోసం గ్రామస్తులు సహకరించాలన్నారు. ధూళిమిట్ట పరిసర గ్రామాల బాలికలు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి, సుద్దాల రేణుకానర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం

మాట్లాడుతున్న లావణ్య

ములుగు, మే 18: మెదక్ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డి విజయం ఖాయమని ఎంపీపీ పెద్దబాల్ లావణ్య అంజ న్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ములుగులోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఆమె 'నమస్తే తెలంగాణ'తో మాట్లా డారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 100 ఏండ్ల అభి వృద్ధి జరిగిందన్నారు. మోసపూ రిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పు టికే విఫలమైందని, వారిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేర న్నారు. పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశా నికి, తెలంగాణకు చేసిందేమీ లేదని ఆమె అన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

ఆయిల్‌పామ్ సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), మే18: ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని హార్టికల్చర్ అధికారి మమత అన్నారు. శనివారం మద్దూరు మండలం లోని వల్లంపట్లలో ఆయిల్‌పామ్ సాగులో అవలంబించాల్సిన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ తెలంగాణ ఆయిల్‌ఫెడ్ సంస్థ సంయుక్తంగా రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌పామ్‌లో మొక్క నాటిన 14నెలలకు పూత ప్రారంభమవుతుం దన్నారు. 30నెలల వయస్సు వచ్చేంత వరకు లేత పుష్పాలను ప్రతి 20 రోజులకు ఒకసారి తొలిగించాలన్నారు. 36 నెలల తర్వాత గెలలు కోతకు వస్తాయని, ఉమ్మడి మద్దూరు మండలంలో 600 ఎకరాల్లో రైతులు ఆయి ల్‌పామ్‌సాగు చేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి శంకర్, ఏఈవోలు, వల్లంపట్ల గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

జల్లి పట్టాలంటే జంకుతున్న రైతులు

ప్రమాదానికి కారణమైన జల్లి మిషన్

కొమురవెల్లి, మే 18 : మండలంలోని గురువన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి సౌత్‌లు మాత్రం గాలికి వొది లేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధి కారుల పర్యవేక్షణ లేదు. రైతులు ధాన్యం పట్టేందుకు ఇచ్చిన జల్లి మిషన్ రైతులకు ప్రాణసంకటంగా మారింది. రైతులు ధాన్యంలో తాలు తీసేందుకు జల్లి మిష ను ఉపయోగిస్తారు. అలాంటి జల్లి మిషన్ మాత్రం ఇక్కడ రైతులు ఉపయోగించుకునేం దుకు జంకుతున్నారు. గురువన్నపేటకు చెందిన బుడిగె మల్లేశం అనే రైతు తన ధాన్యాన్ని జల్లి మిషన్ ద్వారా పట్టే క్రమంలో తన రెండు వెళ్లను కోల్పోయాడు. వెంటనే రైతు మల్లేశాన్ని ఆయన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువన్న పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇచ్చిన జల్లి మిషన్ పట్టా తిప్పుతే కానీ స్టార్ట్ కాదు. మామూలుగా స్విచ్ వేయగానే స్టార్ట్ కావాలి కానీ ఇక్కడ జల్లి మిషన్ మాత్రం పట్టా తిప్పి తేనే స్టార్ట్ అవుతుంది. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుందని భావించిన రైతులు ఆ జల్లి మిషన్ ద్వారా ధాన్యాన్ని పట్టుకుంటు న్నారు.

మురుగు..పరుగు

- రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీళ్లు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్న గుత్తేదారు
- దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

చేర్యాలలో మురుగు నీటి గుంతగా మారిన నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

చేర్యాల, మే 18: పట్టణంలో కొనసాగు తున్న జాతీయ రహదారి నిర్మాణం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు, సూచ నలు లేకుండా జాతీయ రహదారి గుత్తేదారు ఇష్టారాజ్యంగా పనులు కొనసాగిస్తుండడంతో ప్రజలు అందోళనకు గురవుతున్నారు. జన గామ,సిద్దిపేట జాతీయరహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేర్యాల పట్టణంలో నిర్మాణం ప్రారంభించిన రోడ్డుకు ఇరువైపులా పెద్ద డ్రైనేజీ నిర్మాణాన్ని సంబంధితశాఖ అధి కారులు చేపట్టారు. రోడ్డు పనులకు ముందు మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీని తొలిగించి కొత్తగా మురుగు నీటి కాల్వ నిర్మిం చడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంటి ముందుకు నూతన డ్రైనేజీ ఉండడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాల యజమా నులు తమ ఇంటి నుంచి బయటకు వెళ్లి పోయే డ్రైనేజీ నీటిని డ్రైనేజీలోకి లింక్ చేశారు. రోడ్డు పనులు చేసే కాంట్రాక్టర్ డ్రైనేజీ నిర్మాణ పనులను అసంపూర్తిగా చేయడం, కొన్ని చోట్ల అసలు డ్రైనేజీ నిర్మించకపోవడంతో పట్టణం లోని ఇండ్ల నుంచి డ్రైనేజీ నీరు మొత్తం రోడ్డు పై ప్రవహిస్తున్నది.డ్రైనేజీ పనులు పూర్తి కాక పోవడం, విద్యుత్ స్తంభాలు ఉన్నాయనే సాకుతో గుత్తేదారు అక్కడక్కడ పనులు వదిలి పెట్టడడంతో ఆయా ప్రదేశాల్లో మురుగు నీటిలో దోమలు విజృంభిస్తుండడంతో పట్టణ ప్రజలు సాయంత్రం అయితే తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారు. ఆరు నెలలుగా పట్ట ణంలో ఇదే పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఇటీవల చెదురు,మదురు వర్షాలు కురుస్తుం డడంతో డ్రైనేజీ ఉప్పొంగి ప్రవహిస్తూ రోడ్డు పైకి నీరు చేరుకుంటున్నది. సంబంధిత శాఖ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు సమన్వయంతో రోడ్డుకు ఇరువైపులా నిర్మిం చిన డ్రైనేజీల నుంచి నీరు వెళ్లిపోయేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలు వురు కోరుతున్నారు.

140 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



సిద్దిపేట అర్బన్: పీడీఎస్ బియ్యం తరలిస్తున్న డీసీఎం వద్ద పోలీసులు

సిద్దిపేట అర్బన్, మే 18 : అనుమతి లేకుండా డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న 140 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యా న్ని సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీ సులు పట్టుకున్నారు. శనివారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారిపై వరంగల్ నుంచి సిద్దిపేట మీదుగా డీసీఎంలో అక్రమ రవాణా చేస్తున్న పీడీఎస్ రైస్‌ను పోలీ సులు పట్టుకున్నారు. ఈ మేరకు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దుబ్బాకలో..

దుబ్బాక, మే 18: మండలంలోని పెద్దచీ కోడ్‌లో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకు న్నారు. అనుమతి లేకుండా అక్రమంగా రేషన్ బియ్యం డంప్ చేసినట్లు నమ్మదగిన సమాచారంతో శనివారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు దుబ్బాక పోలీసులతో కలిసి గ్రామంలోని గురుపాదం ఇంట్లో 40 క్వింటా ళ్ల రేషన్ బియ్యం(పీడీఎస్ బియ్యం) పట్టు కుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ..అక్ర మంగా రేషన్ బియ్యం, ఇసుక దాచిపెడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వ హిస్తే సెల్: 87126 67445, 87126 67446, 87126 67447 నంబర్లకు సమా చారం అందించాలని సూచించారు.

ముత్యాల తలంబ్రాలు అందజేత

జగదేవ్‌పూర్‌లో భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తున్న రామరాజశర్మ

జగదేవ్‌పూర్, మే 18: భద్రాచలం దేవ స్థానం ముత్యాల తలంబ్రాలను శనివారం జగదేవ్‌పూర్ వేంకటేశ్వరాలయంలో రామ కోటి భక్త సమాజం అధ్యక్షుడు రామరాజు శర్మ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానం నిర్వాహకులు స్వామి వారి ముత్యాల తలం బ్రాలను గజ్వేల్ రామకోటి సంస్థకు 100కేజీలు అందించినట్లు తెలిపారు. గోటి తలంబ్రాల్లో పాల్గొన్న భక్తులకు విశిష్టమైన స్వామివారి తలంబ్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం ముత్యాల తలంబ్రాల విశిష్టతను భక్తులకు తెలియజేశారు. కార్యక్ర మంలో వైశ్యసంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, వెంకటేశం, అమరరాము, రామకృష్ణ, పెద్ది శంకర్ పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు,అధికారులు

హుస్నాబాద్, మే 18: హుస్నాబాద్ పట్ట ణంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం జాతర పోస్టర్‌ను ఆలయం ఆవరణలో ఆలయ కమిటీతో పాటు అధికారుల అధ్వ ర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 23 నుంచి నెల రోజులు జరుగనున్న జాత రకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, కార్య నిర్వహణాధికారి పి కిషన్‌రావు ఈ సంద ర్భంగా తెలిపారు. డైరెక్టర్లు సమ్మయ్య, స్వప్న, లక్ష్మయ్యగౌడ్, రాజయ్య,చంద్రమౌళి, వీరయ్య, ఆలయ అర్చకులు తాటికొండ పర మేశ్వరశర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న జడ్జి శివరంజని

అక్కన్నపేట, మే 18: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివ రంజని అన్నారు. శనివారం మండలంలోని మోత్కులపల్లిలో ఉపాధిహామీ కూలీలు పని చేసే ప్రదేశంలోనే మండల న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవ గాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరానికి నాలుగు న్నర లక్షల లోపు ఆదాయం కలిగిన వారికి కోర్టు కేసుల పరిష్కారం విషయంలో న్యాయ సహాయాన్ని అందించేందుకు ప్రతి మండ లంలో న్యాయసేవాధికార సంస్థ కృషిచేస్తుం దన్నారు. ఒకటి నుంచి 18 ఏండ్లలోపు అబ్బాయిలైనా, అమ్మాయిలైనా నేరానికి పాల్పడితే వారిని ఫోక్సో చట్టం ప్రకారం శిక్షిం చడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలను క్రమశిక్షణతో పెంచితే సమాజంలో నేరాలను అరికట్టవచ్చు న్నారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసు లను కక్షిదారులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఎంపీపీ కవి కుమార్, న్యాయవా దులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వేణు

గజ్వేల్, మే 18: అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొను గోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని డీబీఎఫ్ జిల్లా కార్య దర్శి బ్యాగరి వేణు అన్నారు. శనివారం మండల పరిధిలోని జాలిగామ, బయ్యారం గ్రామాల్లో తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరి శీలించి రైతుల ద్వారా వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తడవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాంటా పెట్టిన ధాన్యం బస్తాలను వెంటనే తర లించాలన్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీ లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు.



జర్నలిస్టు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

జర్నలిస్టు కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

కొండపాక(కుకునూరుపల్లి), మే 18 : కొండపాక మండలంలోని వెలికట్టలో జర్న లిస్టు పురుషోత్తం తండ్రి మాజీ వీఆర్వో యాదగిరి పటేల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి జర్నలిస్టు పురుషోత్తం కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ అమ్ముల రమేశ్, నాయకులు దొమ్మాట చంద్రశేఖర్, పెరుగు స్వామి, అమ్ముల పరశు రాములు, కనకయ్య, నర్సింహులు ఉన్నారు.

'టీఎస్' స్థానంలో 'టీజీ'గా మార్చాలి

కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, మే 18 : టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని కలెక్టర్ ఎం.మను చౌదరి అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరే షన్లు, ఏజెన్సీ పేర్లలో టీఎస్ బదులుగా టీజీగా మార్చాలని తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అభ్రివేషన్స్ సూచించే 'టీ ఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్‌కు బదు లుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా లోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యూలు, ఏజెన్సీల పేర్ల ముందు టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలన్నారు. జిల్లా లోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టీజీతో ప్రారం భమయ్యేలా మార్చుకోవాలన్నారు. లెటర్ హెడ్‌లు, రిపోర్టు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూని కేషన్‌లన్నీ టీఎస్ స్థానంలో టీజీగా మార్చా లన్నారు. శాఖల ద్వారా భవిష్యత్‌లో నిర్వ హించే ఉత్తర, ప్రత్యుత్తరాల్లో టీఎస్‌కు బదు లుగా టీజీని ముద్రించాలన్నారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపా లని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వా నికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

హుస్నాబాద్, మే 18: అకాల వర్షానికి తడి సిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయా లని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శని వారం హుస్నాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి తడిసిన వడ్లను పరిశీలించారు. కొనుగోళ్లలో జాప్యం పై రైతులను, అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అకాల వర్షాలతో చాలామంది రైతులు నష్టపోయారని, వీరందరికీ ప్రభుత్వం నష్టప రిహారం అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తామని, మాట మార్చ డంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండలా ధ్యక్షుడు వెల్దండి రాజేంద్రప్రసాద్, పట్టణా ధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, నాయకులు వేణు గోపాల్‌రావు, కర్ణకంటి నరేశ్, రాయికుంట చందు, సంపత్‌నాయక్, విద్యాసాగర్‌రెడ్డి, చిట్టి గోపాల్‌రెడ్డి, సంతోష్, అనంతస్వామి, రాంప్రసాద్, మహేష్కుర్, భూశంకర్, సాయి కృష్ణ, లక్ష్మయ్య, నరేశ్, రవీందర్, నవీన్, రాజేశ్, యాదగిరి పాల్గొన్నారు.

నేటి నుంచి జయంతి ఉత్సవాలు

వర్గల్, మే 18: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీనాచగిరిదివ్యక్షేత్రంలో నేటినుంచి ఈనెల 22 వరకు స్వామివారి జయంతి ఉత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో అన్నపూర్ణ ప్రకటనలో తెలిపారు. ఆది వారం ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్య హవచనం, రక్షాబంధనం, అంకురార్ప ణతో పూజలు ప్రారంభమవుతాయని, 22న మహాపూర్ణాహుతి, శతఘటాభిషేకం, సాయంత్రం నృసింహ ఆవిర్భావంతో జయంతి ఉత్సవాలు పరిసమాప్తం అవుతా యని ఆమె తెలిపారు.

ఘనంగా వాసవి జయంతి

చేర్యాల, మే 18: పట్టణంలోని వైశ్య భవన్‌లో శనివారం ఆర్యవైశ్య మహాసభ పట్టణ సంఘం ఆధ్వర్యంలో వాసవిమాత జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం నుంచి వైశ్యభవన్ వరకు అమ్మవారిని పల్లకీలో ఊరేగింపు నిర్వహిం చారు. అనంతరం వైశ్యభవనంలో నిర్వ హించిన కార్యక్రమంలో అమ్మవారికి అభి షేకం, పారాయణం,కుంకుమపూజ, ఓడి బియ్యంపోయడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర, జిల్లా, మండల నాయ కులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ విత్తనాలు

హుస్నాబాద్‌టౌన్, మే 18: సబ్సిడీపై విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నా యని ఏఈవో శివరామ్ శనివారం తెలి పారు. జీలుగ 5 కిలోల బస్తా రూ. 1,130, జనుము 40 కిలోల బస్తా రూ. 1,460లకు ఆగ్రోస్, డీసీఎంఎస్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చేర్యాలలో...

చేర్యాల, మే 18 : పట్టణంలోని రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట ఎరువులు, జనుము, జీలుగ ఎరువులు సబ్సిడీపై రైతు లకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఆఫ్రోజ్ శని వారం తెలిపారు. భూసారాన్ని పెంపొం దించి, నేలలో చౌడుదనం తగ్గించే జను ముల, జీలుగ, పచ్చిరొట్ట ఎరువులను రైతులు తమ పంట పొలాల్లో వినియోగిం చాలని కోరారు. రైతులు పట్టదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డుతో ఆయా గ్రామాల ఏఈవోలను సంప్రదించి పర్మిట్ తీసుకుని ఆగ్రోస్ రైతు సేవాకేంద్రంలో కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

సద్వినియోగం చేసుకోవాలి

కొమురవెల్లి, మే 18: రైతులు జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కొమురవెల్లి మండల వ్యవసాయాధికారి మరుపాక నరేశ్ కోరారు. శనివారం కొము రవెల్లి మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు ఏవో నరేశ్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకులతో కలిసి జీలుగ విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పట్టాపాసుబుక్, ఆధార్‌కార్డు జిరా క్స్ ఏఈవోకు అందజేసి 60శాతం సబ్సిడీపై విత్తనాలు పొందవచ్చని సూచించారు.

24న తోర్నాలలో విత్తనమేళా

సిద్దిపేటరూరల్, మే 18: సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాల వ్యవ సాయ కళాశాలలో ఈనెల24న ఉదయం తొమ్మిది గంటలకు విత్తన మేళా నిర్వహిం చనున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త శ్రీదేవి శని వారం ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చే విత్తన రకాలు రైతు లకు ఎలా మేలు చేస్తాయనే విషయాన్ని వివరిస్తామని తెలిపారు. విత్తన మేళాకు రైతులు హాజరుకావాలని కోరారు.

ఎంసెట్‌లో ప్రజిన్‌కు ఉత్తమ ర్యాంకు

చేర్యాల, మే 18: పట్టణానికి చెందిన ఉప్పుల ప్రేమ్‌కుమార్ కుమారుడు ఉప్పుల ప్రజిన్ ఎంసెట్‌లో 159వ ర్యాంకు సాధిం చారు. గతంలో చేర్యాల ప్రాంతంలో ఏ విద్యార్థి సాధించని విధంగా ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడంపై విద్యా అభి మానులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు విద్యార్థి ప్రజిన్‌ను అభినందించారు.

భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మెరుగైన వైద్యం అందించాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మే 18 : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి పుల్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం అక్బర్‌పేట-భూంపల్లి మండ లంలోని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ